

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గజ్వేల్, డిసెంబర్ 3: గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు వివిధ రకాల కారణాలతో దవాఖానల్లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11 మందికి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు దేవేందర్, కాసీం, రమేశ్‌గౌడ్, స్వామి, ఉమార్, నరేశ్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో..

బాధిత కుటుంబ సభ్యుడికి చెక్కు అందజేస్తున్న మహేశ్

కొమురవెల్లి, డిసెంబర్ 3: మండలంలోని పోసాన్‌పల్లికి చెందిన బట్టు ప్రమీల అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందింది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ బాధిత కుటుంబీకులకు అందజేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి అందజేత

చేర్యాల, డిసెంబర్ 3: పట్టణంలోని 11వ అంగన్‌వాడీ కేంద్రానికి జూపల్లి శైలజామల్లారెడ్డి దంపతులు తమ కుమార్తె ప్రవర్ష పుట్టిన రోజు సందర్భంగా చైర్స్, మ్యాట్స్, డస్ట్‌బిన్స్ తదితర సామగ్రిని అందజేశారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రవర్ష పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడంతో పాటు చిన్నారులకు జూపల్లి దంపతులు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి, హెల్పర్ రాజమణి, తల్లులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి విరాళం అందజేస్తున్న జూపల్లి దంపతులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

గజ్వేల్, డిసెంబర్ 3: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబర్ 22ను పురస్కరించుకొని మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపినవారికి మంగళవారం ఎంఆర్‌సీలో బహుమతులు ప్రదానం చేశారు. మండల స్థాయి టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాలిగామకు చెందిన రవళి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణ, ప్రధానోపాధ్యాయులు బస్వరాజు, కరీమొద్దీన్, శారద చేతుల మీదుగా అందజేశారు.

రవళికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈవో కృష్ణ

విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ

చేర్యాల, డిసెంబర్ 3: మండలంలోని అర్జున పట్ల ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎన్ఆర్ఐ అనూషావి జయ్‌కుమార్‌రెడ్డి దంపతుల కుమార్తె వియారెడ్డి పేరిట టై, బెల్ట్‌లు, ఐడీ కార్డులు, లీడర్ కార్డులు, వాటర్ బాటిల్స్‌ను దాతల తండ్రి సుదర్శన్ రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు యశోద, కులకర్ణి, ఎం.ఆర్.మూర్తి, సరిత, రజిత పాల్గొన్నారు.

నాగపురి విద్యార్థుల ప్రతిభ

చేర్యాల, డిసెంబర్ 3: గణిత శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్టులో మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించి ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లు సాధించినట్లు హెచ్ఎం ఎలికట్టె అయిలయ్య తెలిపారు. విద్యార్థి మడిపడిగే నందకిశోర్ తెలుగు మాధ్యమంలో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు గణిత ఉపాధ్యాయులు నిరుపమ, కే.మాధవిలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అడవుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

చేర్యాల, డిసెంబర్ 3: మండలంలోని నాగపురి ఉన్నత పాఠశాలలో మంగళవారం వన్య ప్రాణుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నుంచి అడవుల సంరక్షణపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బై.రాయుడు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ పర్యావరణ సమతుల్యతను కాపాడడం, జంతువులను సంరక్షించడం, అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ మార్గాలు, పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎలికట్టే అయిలయ్య, ఉపాధ్యాయులు పద్మ, నిరుపమ, విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, మాధవి, యాదగిరి, స్వర్ణకుమార్, రాజేశ్వరి, కనకలింగం, శ్రీధర్, ఫహీం సుల్తానా, ఎండీ.ఉమర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో డీఈవో తనిఖీ

చేర్యాల, డిసెంబర్ 3 : జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, ముస్త్యాల మోడల్ స్కూల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఈవో విద్యార్థులతో కలిసి మోడల్ స్కూల్‌లో భోజనం చేశారు.కేజీబీవీలో వంట చేసే వారికి పలు సూచనలు చేశారు.అనంతరం పట్టణంలోని భవిత సెంటర్ జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన వారితో పాటు దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంతో ఉండాలన్నారు. ఆయన వెంట ఎంఈవో కిష్టయ్య ఉన్నారు.

ముస్త్యాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

అయ్యప్పస్వాములకు సన్మానం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 3: హుస్నాబాద్ నుంచి శబరిమలైకు 47రోజులు పాదయాత్ర చేసి తిరిగి వచ్చిన స్వాములకు మంగళవారం అయ్యప్ప స్వాములకు ఘనస్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో పాదయాత్ర చేసిన వచ్చిన స్వాములు శ్రీమంతుల నరేందర్, గూడూరు శ్రీనివాస్, భారతం కృష్ణస్వాములను సన్మానించారు. దేవునిపట్ల నియమ నిష్టలతో స్వామివారి వద్దకు వెళ్లి ఆరోగ్యంగా తిరిగి వచ్చిన అయ్యప్ప స్వాములను మిగితా అయ్యప్పలు ఆదర్శంగా తీసుకుని భక్తిశ్రద్ధలతో దీక్ష కొనసాగించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి గౌరవ అధ్యక్షుడు సుద్దాల చంద్రయ్య, అయ్యప్ప స్వాములు శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, విజయభాస్కర్, శివారం, ప్రేమ్‌కుమార్, మల్లన్న, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సన్మాన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకట్ తదితరులు

అమరుల త్యాగాలు మరువలేనివి



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీమాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 3: తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుల త్యాగాలు మరువలేనివని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడైన శ్రీకాంత్‌చారి త్యాగాన్ని తెలంగాణ సమాజం మరువదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండే మధు, నవాజ్‌మీరా, నూనె కుమార్, నాయకులు కృష్ణారెడ్డి, జాఫర్‌ఖాన్, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణాగౌడ్, దయాకర్ రెడ్డి, గొడుగు స్వామి, రమేశ్‌గౌడ్, రాజేశ్వర్ రావు, నరేశ్‌గౌడ్, స్వామిచారి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, గుంటుక రాజు, కనకయ్య, మల్లేశం, శ్రీధర్ పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 3: తెలంగాణ అమరవీరుడు, మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని కొండపాక మండల కేంద్రంలో నిర్వహించారు. శ్రీకాంత్‌చారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అంబటి బాలచందర్‌గౌడ్, బొద్దుల రామకిష్టయ్య, కొడకండ్ల భిక్షపతి, బాలనర్సుయాదవ్, కనకరాజుగౌడ్, చెన్న రమేశ్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడలో నివాళులర్పిస్తున్న నాయకులు

కోహెడలో...

కోహెడ, డిసెంబర్ 3: తెలంగాణ తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంత్‌చారి వర్ధంతిని సామాజిక కార్యకర్త పడిశెట్టి రాజు నిర్వహించారు. ఆయన చిత్రపటానికిపూల పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు, తేలు యాదగిరి, ముంజ ప్రకాశ్‌గౌడ్, గంగధర రమేశ్, మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

కూరెల్లలో...

మండలంలోని కూరెల్లలో సీపీఐ మాజీ సర్పంచ్‌లు అన్నవేని కనుకయ్య, తాల్లపెల్లి ఎల్లయ్య గౌడ్ శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట,డిసెంబర్ 3: స్థానిక పాత బస్టాండ్ వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ నివాళులర్పించారు. నాయకులు కూర బాల్ రెడ్డి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన నాయకులు

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 3: రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి బీఆర్ఎస్ యువజన నాయకులు నివాళులర్పించారు. కౌన్సిలర్లు వంగ రేణుకాతిరుమల్‌రెడ్డి, సాయి ఈశ్వర్, బీఆర్ఎస్ యువజన నాయకులు రజనీకాంత్‌రెడ్డి, వెంకట్, సాయిప్రేమ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆకాశ్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.

కొండపాకలో శ్రీకాంత్‌చారి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మట్టి డంపు సీజ్

చేర్యాల, డిసెంబర్ 3 : మండలంలోని కడవేర్గు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన మట్టి డంపును గుర్తించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 200 ట్రిప్పుల మట్టిని ఈ నెల 5న ఉదయం 11గంటలకు వేలం వేయనున్నట్లు తెలిపారు.ఆసక్తిగల వ్యక్తులు వేలంలో పాల్గొనాలని కోరారు.

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా యాదగిరి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 3: సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఆలేటి యాదగిరిని గజ్వేల్‌లో జరిగిన సీపీఎం మహాసభలో వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటం చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

దొంగలను పట్టుకున్న పోలీసులు

చేర్యాల, డిసెంబర్ 3: మండలంలోని కడవేర్గు కనకదుర్గమాత ఆలయంలో నవంబర్ 30న రాత్రి సమయంలో హుండీచోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నీరేశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని హనుమంతులపేట గ్రామానికి త్రిదండి అనిల్, పైడి అజయ్‌ను గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో కనకదుర్గామాత ఆలయంలో హుండీ ఎత్తుకుపోయినట్లు తెలిపారన్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

మర్కూక్, డిసెంబర్ 3: మండలంలోని గణేశ్‌పల్లి,వర్దరాజ్‌పూర్ గ్రామాల్లోని విత్తన దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి రాధిక, మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపుల్లోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు,విత్తన షాపుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తాం

చేర్యాల, డిసెంబర్ 3 : నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తామని తెలంగాణ వైద్య మండలి సభ్యుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎథిక్స్ కమిటీ సభ్యుడి ఆధ్వర్యంలో యాంటీ క్వేకరి బృందం చేర్యాల మండలంలోని పలు క్లినిక్‌లను తనిఖీ చేసింది. పెద్దమ్మగడ్డ ఏరియాలో రామచంద్రం, చేర్యాల పట్టణంలో భాస్కర్, మద్దూర్‌లో శ్రీశైలం క్లినిక్స్‌లో యాంటీబయోటిక్‌లు, స్టెరాయిడ్స్ ఇస్తున్నారని గుర్తించారు. వెంకటసాయి దవాఖాన, అక్షర దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ అర్హత లేకున్నా వైద్యం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయిస్తామన్నారు. హెచ్ఆర్‌డీఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ గౌతమ్, యాంటీ క్వేకరి బృందం సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్, కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 3 : సిద్దిపేట పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తనిఖీ చేశారు. ఈ మేరకు హాస్టల్‌లోని భోజనశాలను పరిశీలించి.. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్‌లో ఉన్న వసతులు, సమస్యల గురించి, అడిగి తెలుసుకున్నారు.

హామీలు అమలు చేయాలి

నంగునూరు, డిసెంబర్ 3: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందని ఉత్సవాలు జరుపుకోవడం కాదని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాలమాకులంలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించేది వైద్యారోగ్య ఉత్సవాలు కాదని, అనారోగ్య ఉత్సవాలని ఎద్దేవా చేశారు.

పాలమాకులలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో వైద్యరంగానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ పంగ కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులను గౌరవించాలి

జగదేవపూర్. డిసెంబర్ 3: విభిన్న ప్రతిభావంతులను గౌరవించాలని మండల విద్యాధికారి మాధవరెడ్డి సూచించారు. మంగళవారం మండల కార్యాలయం వద్ద విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం సైదులు, టీచర్లు విజయలక్ష్మి, సునీత, రేఖ, రిసోర్స్ పర్సన్స్ బాలయ్య, కరుణాకర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి

బెజ్జంకి, డిసెంబర్ 3: రైతులు, ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీనియర్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తిగా రైతు రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా సగం మందికి కూడా చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో వరిధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాటమార్చి సన్నరకానికి ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రైతు బంధు రూ.15 వేలకు పెంచి ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఎగనామం పెట్టి రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, కనగండ్ల తిరుతపతి, లక్ష్మారెడ్డి, బిగుళ్ల మోహన్, దుర్గు సుదర్శన్, బెజ్జంకి కిష్టయ్య, మహేందర్, కల్లెపల్లి శ్రీనివాస్, ర్యాగటి రవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గం

సిద్దిపేట, డిసెంబర్ 3:ఎయిడ్స్‌కు నివారణ ఒక్కటే మార్గమని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిద్దిపట పట్టణంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణ్‌కుమార్, నర్సింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ జయకుమారి, డాక్టర్ శ్రావణి, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి ఈ ర్యాలీని గవర్నమెంట్ జనరల్ దవాఖాన నుంచి డిగ్రీ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించాలన్నారు. ఎయిడ్స్ నిర్మూలనలో ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శాంతి , శ్రావణి, మహేశ్వరి, అధికారులు నవీన్, రాజ్‌కుమార్, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జయకుమారి, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి , లక్ష్మణాచారి, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు,ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దిపేటలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 3: ఎయిడ్స్‌పై యువతకు అవగాహన కలిగి ఉండాలని అధ్యాపకుడు డాక్టర్ మదన్‌మోహన్ సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ చర్యలు, లైంగిక సంక్రమణ వ్యాధ్యులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అయోధ్యరెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 3 : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు ఎల్లం, కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తమ సమస్యలు పరిష్కంచాలని డిమాండ్ చేస్తూ అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు డాక్టర్ తేజస్వీనికి వినతి పత్రం అందజేశారు.

పెండింగ్ డబ్బులు చెల్లించాలి

జగదేవపూర్, డిసెంబర్ 3: మండలంలోని జగదేవపూర్, తీగుల్ పీహెచ్‌సీలో పని చేస్తున్న ఆశవర్కర్లకు పల్స్ పోలియో సర్వే పెండింగ్ డబ్బులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఆశవర్కర్లతో కలిసి ఆయన మెడికల్ అధికారి సత్యప్రకాశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆశవర్కర్ల యూనియన్ నాయకురాళ్లు మాధవి, కవిత, నిర్మల, పద్మావతి, ఉమారాణి, బాలమణి, కవిత, ప్రియాంక, మమత, సంతోష, సలీం, వసంత తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశ వర్కర్లు

వేరుశెనగ సాగు లాభదాయకం

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 3: మండలంలోని మందపల్లిలో రైతు జైపాల్‌రెడ్డికి చెందిన వేరుశెనగ పంటను మంగళవారం మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. యాసంగిలో వేరుశనగ సాగు చేయడం ద్వారా తక్కువ కాలంలో తక్కువ నీటి తడులతో అధిక లాభాలు గడించవచ్చన్నారు. యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులు అధిక దిగుబడి పొందుతారని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మిరుదొడ్డి: అల్వాల-చెప్యాలలోని గురుకులంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

కొమురవెల్లి కేజీబీవీలో విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాల పర్వతాలుయాదవ్

మిరుదొడ్డి, డిసెంబర్ 3: గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్‌వీ దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షుడు పాపని సురేశ్ గౌడ్ ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను మంగళవారం తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బీఆర్ఎస్‌వీ నేతలు యాదగిరి, అహ్మద్, కుమార్, ఐలయ్య, రాజు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, డిసెంబర్ 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల బాటలో భాగంగా సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతాలుయాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్, మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, నాయకులు తలారి కిషన్, తాండ్ర సాగర్, విరాట్ బాబు పాల్గ